మన తెలంగాణ
అక్షరం సాక్షిగా ఇది ప్రజల పక్షం

# పోటీతత్వం ఉన్నవారే ప్రభుత్వ ఉద్యోగాల్లో రాణింపు

## ప్రిన్సిపాల్ ఇటిక్యాల రామరాజు యాదవ్ హితవు

**మన తెలంగాణ/ కొల్లాపూర్ రూరల్ :** ప్రతి పోటీ పరీక్షకు రీజనింగ్ మెంటల్ ఎబిలిటీ కీలకమని పోటీ పరీక్షల్లో పోటీతత్వం ఉంటేనే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగులుగా రాణిస్తారని కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇటిక్యాల రామరాజు యాదవ్ అన్నారు. గురువారం తెలంగాణ అకాడమి స్కిల్, నాలెడ్జ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహించిన టాస్క్‌వర్క్ షాప్ ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఇటిక్యాల రామరాజు యాదవ్, కళాశాల టాస్క్ కన్వీనర్ టి.వెంకటయ్య మాట్లాడుతూ 100 మంది విద్యార్థులు ఈ రెండు రోజుల్లో టాస్క్, వర్క్ షాప్‌లో ఉత్సాహంగా హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు ఉదయ్‌కుమార్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు



కొల్లాపూర్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ అకాడమీ స్కిల్ అండ్ నాలెడ్జ్(టాస్క్) ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించే శిక్షణా తరగతులను బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్ ప్రారంభించారు. వృత్తి నైపుణ్యాలను పెంచుకునేందుకు శిక్షణలు దోహదపడతాయన్నారు. చదువుతో పాటు, వృత్తి నైపుణ్యాలు సాధించేలా శిక్షణలను ఉపయోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో టాస్క్ కన్వీనర్ వెంకటయ్య, రిసోర్స్ పర్సన్ టీ.వెంకటేష్‌తో పాటు కళాశాల అధ్యాపకులు ఉన్నారు.

# డిగ్రీ కళాశాల విద్యార్థులకు "టాస్క్" శిక్షణ తరగతులు...

కొల్లాపూర్, మార్చి 20 ( పవర్ విలేకరి) తెలంగాణ అకాడమీ స్కిల్ మరియు నాలెడ్జ్ టాస్క్ ఆధ్వర్యం లో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా తరగతులను బుధవారం రోజు ప్రారంభించారు.

ఈ శిక్షణా తరగతుల కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఇటిక్యాల రామరాజు యాదవ్ అధ్యక్షత వహిస్తూ మాట్లాడుతూ ప్రతి పోటీ పరీక్షలకు మెంటల్ ఎబిలిటీ రీజనింగ్ అనునవి విద్యార్థినీ విద్యార్థులకు కీలకమని విద్యార్థులకు తెలియజేశారు.



శిక్షణ తరగతుల కొరకై రిజిస్ట్రేషన్ చేయించుకున్న విద్యార్థిని విద్యార్థులకు కళాశాల టాస్క్ కన్వీనర్ టి. వెంకటయ్య స్వాగత వచనాలు పలికారు.

బుధవారం గురువారం రెండు రోజులుగా సాగే ఈ శిక్షణ తరగతులకు టాస్క్ ప్రత్యేక ట్రైనర్ టి. వెంకటేష్ రిసోర్స్ పర్సన్ గా వ్యవహరిస్తూ వివిధ అంశాల పై విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను ఇవ్వడం జరుగుతుందని శిక్షణ తరగతుల నిర్వాహకులు తెలియజేశారు.

ఈ టాస్క్ శిక్షణ తరగతుల కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు కురుమయ్య, రమేష్ కుమార్, స్వర్ణలత, శివుడు, స్వామి సాగర్, జగన్నాథం, సోఫీ పాషా, కవిత, వసుంధర, మౌనిక, అనిత, బోధనేతర సిబ్బంది కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఉపస్థితి అయ్యారు.

యస్.పి.మల్లికార్జున సాగర్, సీనియర్ జర్నలిస్ట్, కొల్లాపూర్.